సూర్య
www.suryaa.com
17 Apr 2025 - Page 7

# సాహితీవేత్త బిరుదురాజు రామరాజు శతజయంతి సదస్సు...!



రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : సాహిత్యఅకాడమీ, శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం సంయుక్త ఆధ్వర్యంలో సాహితీవేత్త బిరుదురాజు రామరాజు శతజయంతి సదస్సును సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. సాహిత్యఅకాడమీ తెలుగు సలహామండలి సంచాలకులు సి.మృణాళిని సదస్సును ప్రారంభించారు. శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం గౌరవ కార్యదర్శి టి.ఉదయవర్లు సభకు అధ్యక్షత వహించారు. జీవితాంతం సాహిత్యసమార్చన చేసిన దీక్షాపరుడు బిరుదురాజురామరాజు అని జానపదం తరగని ఘని అని ,జానపదంపై బిరుదురాజు చేసిన పరిశోధనా మార్గం ఇప్పటికీ అనుసరణీయంగా ఉందని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందరావు(ముఖ్యఅతిథి) పేర్కొన్నారు.తన గురువు బిరుదురాజు షష్టిపూర్తి సంచికలో తాను మంచి వ్యాసం రాసానని తెలిపారు.'పరిశోధకా.'అంటూ తనను సంభోదించేవాడని అన్నారు. ఆంధ్రయోగుల జీవిత విశేషాలను సేకరించి అక్షరీకరించిన ఘనుడు బిరుదురాజు అని పేర్కొన్నారు. ఆయన జీవితం ధన్యమని అన్నారు.అమ్మంగి వేణుగోపాల్ కీలకోపన్యాసం చేసారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దాదాపుగా అన్ని జిల్లాలు పర్యటించి జానపద సాహిత్యాన్ని బిరుదురాజు వెలికితీసారని,ఎన్నో తాళ్ళపత్రగ్రంథాలను పరిశీలించి విలువైన సమాచారాన్ని సేకరించారని, జానపదులతో ముచ్చటించి ఎన్నో జానపదాలను తన పరిశోధనలో పొందుపరిచారని అన్నారు. ఆంధ్రయోగుల జీవితాలను ఎంతో పరిశోధించి రాసారని రామరాజు కృషి గొప్పదని అన్నారు. కే.లీలావతి.పాకనాటి జ్యోతి, కంచి విజయలక్ష్మి,సీహెచ్ లక్ష్మణ చక్రవర్తి,కే. విద్యావతి, టి.గౌరీశంకర్, సంగిశెట్టి శ్రీనివాస్.సాగి కమలాకరశర్మ, కాంచనపల్లి గోవర్ధన్‌రాజు,తిరునగరి దేవకీదేవి, వీసీ సూర్యధనుంజయ్, శ్రీరంగాచార్య, పద్మలు స్మారకోపన్యాసాలు చేసారు.స్మారక సంచికను ఆవిష్కరించారు. బిరుదురాజు కుటుంబసభ్యులు -రఘునారాయణరాజు, యాదవరాజు, ప్రతాప్‌రాజు, అనిల్‌కుమార్, ఆదిత్యభట్, రుక్మిణి ,డా.భట్టు లక్ష్మీనారాయణరాజు, రుద్రవరం సుధాకర్, మహతికీర్తన, మధుకర్, దినకర్, అఖిల,కాంచనపల్లి రాజేంరాజు, హరికేసరి, నాగరాజు,రత్నశ్రీ, డి.స్వామి,డి.సుజాత పాల్గొన్నారు.